## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, ఫిబ్రవరి 21, 2026 పేజీలు:6


## బాల్కొండలో గంజాయి రాకెట్

# భగ్నం

### -1.2 కిలోల గంజాయి స్వాధీనం
### - ఆరుగురు అరెస్ట్... మరికొందరు పరారీలో



**నిజామాబాద్ రూరల్ ఫిబ్రవరి, 20 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాల్కొండలో గంజాయి విక్రయ ముఠాను పోలీసులు భగ్నం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా బాల్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక దాడి నిర్వహించి 1.2 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ మేరకు కేసు క్రైమ్ నం.17/2026గా నమోదు చేసి, ఎన్‌డీపీఎస్

-మిగతా 2లో..

# మెనూ పాటించరా?

### అసంతృప్తి వ్యక్తం చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**రామారెడ్డి ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషనర్ గోలి శ్రీనివాస్, రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీకాల భైరవ స్వామి ఆలయాన్ని దర్శించుకుని తదుపరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ



-మిగతా 2లో..

## వడ్లం గ్రామంలో విద్యుత్ షాక్‌తో

# ఇద్దరి మృతి



పెద్ద కొడప్గల్, (ప్రజాజ్యోతి)

వడ్లం గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మృతి చెందడంతో

-మిగతా 2లో..



## నిజామాబాద్ మేయర్‌గా కూరగాయల ఉమారాణి

# ప్రమాణస్వీకారం

### మంత్రులు పార్టీ నేతల సమక్షంలో బాధ్యతల స్వీకారం

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 20 (ప్రజా జ్యోతి)**


నిజామాబాద్ నగరపాలక సంస్థ మేయర్‌గా కూరగాయల ఉమారాణి ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్

-మిగతా 2లో..



### బాల్కొండలో గంజాయి రాకెట్

# భగ్నం




చట్టంలోని సెక్షన్లు 8(సి), 20(బి)(ఐఐ)(బీ), 27(బి)తో పాటు జువెనైల్ జస్టిస్ చట్టం సెక్షన్ 77 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విశ్వసనీయ సమాచారం మేరకు బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉన్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.30 వేల విలువైన 1.2 కిలోల ఎండు గంజాయి, 6 స్మార్ట్ మొబైల్ ఫోన్లు, హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్, జిప్ లాక్ కవర్లు, ప్లాస్టిక్ కవర్లు, చేతి సంచి స్వాధీనం చేసుకున్నారు.

కిలోకు రూ.20 వేలు... ప్యాకెట్‌కు రూ.400--500

విచారణలో ప్రధాన నిందితుడు మహారాష్ట్రలోని కిన్వాట్ ప్రాంతం నుంచి కిలోకు సుమారు రూ.20 వేల చొప్పున గంజాయి కొనుగోలు చేసి, బాల్కొండ--పెర్కిట్--ఆర్మూర్ ప్రాంతాల్లో 5 గ్రాముల చిన్న ప్యాకెట్లుగా విభజించి రూ.400--500లకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. యువతను లక్ష్యంగా చేసుకుని మొబైల్ ఫోన్ల ద్వారా ఆర్డర్లు స్వీకరించి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒక్కో ప్యాకెట్‌పై రూ.100 కమిషన్ ఇచ్చి ఏజెంట్ల ద్వారా వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలింది.

బాలుడిని వినియోగించిన ముఠా

గంజాయి అమ్మకాల్లో ఒక బాలుడిని వినియోగించినట్లు బయటపడటంతో జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. జువెనైల్ నిందితుడిని సంబంధిత అధికారుల ముందు హాజరుపరచగా, మిగతా నిందితులను రిమాండ్‌కు తరలించనున్నారు. స్వాధీనం చేసిన మొబైల్ ఫోన్లను సాంకేతిక విశ్లేషణకు పంపించి మరిన్ని లింకులను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ కేసును ఛేదించడంలో సీఐ జాన్ రెడ్డి, ఎస్సై శైలేందర్, పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించారని పేర్కొంటూ, వారి సేవలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు. జిల్లాలో మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

### నిజామాబాద్ మేయర్‌గా కూరగాయల ఉమారాణి

# ప్రమాణస్వీకారం




రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా మేయర్ బాధ్యతలు స్వీకరించిన ఉమారాణికి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. నగర అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజాసేవలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మేయర్‌కు మాల మహానాడు శుభాకాంక్షలు

**పుష్పగుచ్ఛం, శాలువాతో ఘన సన్మానం**



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్‌గా శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన కూరగాయల ఉమారాణిని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. నగరాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం నగర సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కోరారు.

మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నగరాభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని మేయర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# మెనూ పాటించరా?



చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు, శుభ్రత, పరిసరాలు, ల్యాబ్, స్టాక్ రూమ్, స్టోర్ రూమ్, వివిధ రకాల రిజిస్టార్ లు, బాధితులకు అందిస్తున్న సేవల పై వారికి అందిస్తున్న వైద్యం తీరు ను ఆస్పత్రికి వచ్చే బాధితులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం ఏ విధంగా అందిస్తున్నారు. అడిగి తెలుసుకున్నారు తదుపరి మెనూ ప్రకారం చిన్న పిల్లలకు, గర్భిణీ లకు బాలింతలకు బలమైన పౌష్టికాహారం అందించాలని గుడ్డు పరిమాణం సుమారు 40 గ్రాముల నుండి 50 గ్రాముల వరకు ఉండేలా చూసుకోవాలని సంబంధిత శాఖ అధికారి పిడి ప్రేమీల,సూపర్వైజర్ జ్యోతి తో మాట్లాడుతూ లబ్ధిదారులకు నాణ్యమైన, స్పష్టమైన పౌష్టికాహారం అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ పాఠశాల, ప్రైమరీ పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో మిడ్ డే మీల్స్ ఏ విధంగా వండుతున్నారు. మెనూ ప్రకారం పిల్లలకు రోజువారీగా ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ప్రతి పిల్లవాడికి అందాల్సిన పౌష్టికాహారం వండి పిల్లలకు పెట్టాల్సిన బాధ్యత ఉంటుందని పాఠశాల యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం పై మెనూ ప్రకారం కూరగాయలు వండడం లేదని,నిర్లక్ష్యంగా వహించడం సరికాదని పాఠశాల ఫుడ్ ఇన్చార్జి టీచర్ల పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక నుండి ఇలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండు రకాల కూరగాయలు పెట్టాల్సింది. ఒకే పప్పు తో పాటు వారానికి మూడుసార్లు అందించాల్సిన కోడిగుడ్డు రెండుసార్లు అందించడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధంగా పిల్లల కు వడ్డించడం సమంజసం కాదని, పాఠశాల పిల్లలతో ప్రత్యక్షంగా వారితో మధ్యాహ్న భోజనం బాగుందా మీరు అన్నం అందరూ సమయానికి తింటున్నారా? ఏ విధంగా వడ్డిస్తున్నారు. ఆహారం రుచికరంగా ఉంటుందా నాణ్యమైన అన్నం వండడం జరుగుతుందా, ఎవరైనా ఇంటి నుండి టిఫిన్ బాక్సులు తెచ్చుకుంటున్నారా అని ఆరా తీశారు. వారానికి ఎన్నిసార్లు గుడ్లు పెడుతున్నారు అని తరగతి గదిలో పిల్లతో మాట్లాడారు. తదుపరి పాఠశాల హెడ్మాస్టర్లను హెచ్చరిస్తూ మిడ్ డే మిల్స్ ఇన్చార్జి బాధ్యులు ఎవరు ఇలా ఎందుకు చేస్తున్నారు. డీఈఓ రాజు ను, ఎంఈఓ ఆనంద్ రావు లను పర్యవేక్షణ సరిగా చేయడం లేదా అని ప్రశ్నించారు.

ఫుడ్ కమిషనర్ మాట్లాడుతూ..!

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆహార భద్రత చట్టం ఎన్ ఎఫ్ ఎస్ ఏ 2013 అమలును పర్యవేక్షించడం, ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులు మరియు పోషకాహార నాణ్యతను పెంచడం ఈ కమిషన్ యొక్క ప్రధాన బాధ్యతలు రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీలు, మరియు పాఠశాలల్లో నాణ్యమైన ఆహార సరఫరాను పర్యవేక్షించడం.తో పాటు

ఈ కమిషన్ రాష్ట్రంలో ఆహార భద్రత చట్టం అమలును పర్యవేక్షిస్తుంది అని తెలిపారు. పౌష్టికాహారం పై ఎవరికైనా ఎక్కడైనా సమస్యలు ఉంటే మా ఫుడ్ కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని తెలపడం జరిగింది. ఈ ఫుడ్ కమిషనర్ తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, శారద, భారతి, జ్యోతి, వీరితోపాటు జాయింట్ కలెక్టర్ విక్టర్, డిఎంహెచ్వో విద్య, అసిస్టెంట్ డిఎంహెచ్వో రామిరెడ్డి, డీఈవో రాజు, ఐసిడిఎస్ పిడి ప్రమీల, సూపర్వైజర్ జ్యోతి, మండల తాసిల్దార్ ఉమలత,వైద్యాధికారి సురేష్, ఎంపీ ఓ తిరుపతి రెడ్డి, ఎంఈఓ ఆనంద్ రావు, ఆర్ ఐ రవికాంత్, సెక్రెటరీ ప్రశాంత్, గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, వీరితో పాటు జిల్లా అధికారులు, మండల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### వడ్లం గ్రామంలో విద్యుత్ షాక్‌తో

# ఇద్దరి మృతి

గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మచ్కురి నాగయ్య కౌలాస్ ప్రాజెక్టులో లస్కర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం విధి నిర్వహణకు వెళ్లే ముందు ఇంట్లో బట్టలకు ఐరన్ చేసుకుంటుండగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.

అదే గ్రామానికి చెందిన పసుపుల లక్ష్మీ ఇంట్లో బీరువాలో వస్తువులు సర్దుతుండగా, బీరువాకు విద్యుత్ సరఫరా ఉండటంతో ఆమెకు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు సావిత్రి, సత్యవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు. ఈ రెండు ఘటనలతో వడ్లం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# దోమకొండ సంస్థానానికి జేబీఎస్ ఎక్స్ప్రెస్

**- షబ్బీర్ అలీ చొరవతో బస్సు సౌకర్యం**
**-ఉదయం 5:40 కి దోమకొండ నుండి బయలుదేరుతుంది**
**-బస్సును ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్**




కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా దోమకొండ మండలానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చొరవతో దోమకొండ నుండి జేబీఎస్ వరకు ఎక్స్ప్రెస్ బస్సు ను శు క్రవారం రోజు ప్రారంభించారు. శుక్రవారం రోజు మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ బస్సును ప్రారంభించి, బస్సు డ్రైవర్ను, కండక్టర్ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ బస్సు ఉదయం 5:40 నిమిషాలకు దోమకొండ నుండి మొదలై పెద్ద మల్లారెడ్డి రామయంపేట్ మీదుగా జేబీఎస్ కు 8:30 నిమిషాలకు చేరుకుంటుందన్నారు. మండలానికి ఈ బస్సు వేయడం వల్ల హైదరాబాద్ పట్టణంలో చదువుకుంటున్న యువత కు, వ్యాపారస్తులకు, మెరుగైన వైద్యానికై హైదరాబాద్ వెళ్లే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి మండల సమస్యను తీసుకెళ్లినప్పుడు సానుకూలంగా స్పందించాడని తెలిపారు. బస్సును మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రి, ఆర్టీసీ ఆర్ఎంవో, డిపో మేనేజర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ వనదుర్గ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే

**రాజంపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ వనదుర్గ పెద్దమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరై పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఐక్యంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య బాలరాజ్, ముదిరాజ్ కుల సంఘ పెద్దలు, సభ్యులు, బీజేపీ కార్యకర్తలు, జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నీలం చినరాజులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్మన్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20**
శుక్రవారం జిల్లాలో పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ కు స్వాగతం పలికి సత్కరించిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్. మంత్రి మున్సిపల్ చైర్మన్ ను అభినందిస్తూ కామారెడ్డి నగరాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం తరుపున తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ షాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్ మరియు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర లను కూడా మున్సిపల్ చైర్ పర్సన్ మర్యాద పూర్వకంగా షాలువా తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, కామారెడ్డి మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ మాల్తుమ్మెదపై గ్రామా సభ తీర్మానం



**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని మల్తుమ్మెద గ్రామా పంచాయితీలో శు క్రవారం గ్రామా సభ నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామంలోని పారిశు ధ్యం నివారణ కోసం సంవత్సరంలో ప్రతీ 2 నెలలకు ఒక రోజు గ్రామంలో స్వచ్ఛ మాల్తుమ్మెద, స్వచ్ఛ భారత్ అనే కార్యక్రమం చేపట్టి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుధామని గ్రామ సభలో తీర్మానం చేసినట్లు సర్పంచ్ పుప్పాల సాయిలు తెలిపారు. అలాగే గ్రామంలోని పలు సమస్యలపై చర్చించి తాగునీరు, విద్యుత్తు, మరియు గ్రామంలో ప్రస్తుత తరం మరియు భవిషత్ తరాల కోసం వనరులు కాపాడుకోవాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథీ ఏఈ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ శివకుమార్ గౌడ్, పాలక వర్గం సభ్యులు, హెల్త్ డిపార్ట్ మెంట్ దేవదాస్, అంగన్వాడి, ఆశ వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భరోసా సెంటర్ నిర్వహణకు ఇన్‌చార్జ్ గా మహిళా ఎస్ఐ డి. శ్రావంతి

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 20. (ప్రజాజ్యోతి)**
ప్రస్తుతం భరోసా సెంటర్, కామారెడ్డి ఇన్‌చార్జ్ గా విధులు నిర్వహిస్తున్న మహిళాఎస్ఐ జి. జ్యోతి అనారోగ్య కారణాల వల్ల సెలవులో ఉన్న నేపథ్యంలో, కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా ఎస్ఐ డి. శ్రావంతి ని భరోసా సెంటర్, కామారెడ్డి ఇన్‌చార్జ్ గా నియమించడం జరిగింది. మహిళా ఎస్ఐ డి. శ్రావంతి భరోసా సెంటర్ నిర్వహణను పర్యవేక్షిస్తూ, మహిళలు, పిల్లలు మరియు ఇతర బాధితులకు అందిస్తున్న సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.
జిల్లాలో బాధితులకు న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ మరియు అవసరమైన సహాయాన్ని సమగ్రంగా అందించడం భరోసా సెంటర్ ప్రధాన లక్ష్యమని, ఈ సేవలు నిరంతరంగా అందుబాటులో ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

**-ఇద్దరిపై కేసు నమోదు..**



నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై శుక్రవారం ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించినట్లు ఎల్లారెడ్డి ఎక్సైజ్ ఎస్సై శరత్ తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జప్తి జనకంపల్లి తండాలో రమావత్ బాబు, కన్నారెడ్డి గ్రామంలో పేరుపల్లి సాయిబాబా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి అక్రమంగా నిల్వ ఉంచిన 6.12 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. ఈ దాడిలో కానిస్టేబుల్ లావణ్య, స్రవంతిలు ఉన్నారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**-- బిజెపి జిల్లా కోశాధికారికి మాతృవియోగం**
**-- 95 ఏళ్ల రెడ్డి గారి రాజమ్మ**
**-- రెడ్డి గారి రమేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 20 బిక్కనూరు (ప్రజా జ్యోతి)
భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కోశాధికారి రెడ్డి గారి రమేష్ రెడ్డి తల్లి వృద్ధాప్య సమస్యలతో ఇటీవల మరణించింది. శుక్రవారం బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాతృవియోగంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ రెడ్డి, కామారెడ్డి కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల వ్యూహరచన సమావేశం





-- ఉమ్మడి బిక్కనూరు కార్యకర్తలతో సమావేశం
-- తిప్పాపూర్ రెడ్డి కళ్యాణ మండపంలో సమావేశం
-- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 20 భిక్కనూరు (ప్రజా జ్యోతి) రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి బిక్కనూరు బిజెపి కార్యకర్తలు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామంలోని రెడ్డి కళ్యాణ మండపంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరయ్యాడు. ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశాడు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు, రాజంపేట మండలాల కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ పాలు ఇచ్చు గది ఏర్పాటు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20**

బీబీపేట మండల కేంద్రంలో గల బస్టాండు ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం అమ్మ పాలు ఇచ్చు గదినీ సర్పంచ్ ఏదుల సాత్విక సాయిప్రారంభించారు. బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాంలో బెస్ట్ ఫీడింగ్ క్యాబిల్స్ ప్రారంభోత్సవం శుక్రవారం రోజున బీబీపేట బస్టాండ్ ఆవరణంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో భాగంగా తల్లి చంటి పిల్లకు పాలు ఇవ్వడానికి పాలు ఇచ్చే గదులను బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సాత్విక గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక సిబ్బంది శారద మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం గురించి, మరియు కామారెడ్డి జిల్లాలలో పలు బస్టాండ్లలో 15 బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబేజ్ ఏర్పాటు చేశామని తల్లి పాలిచ్చే గదుల యొక్క ప్రాముఖ్యత గురించి వారి యొక్క సేవల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, పంచాయతీ



సెక్రెటరీ రమేష్, ఏ ఎస్ ఐ, ఐ సి డి ఎస్ ఇంచార్జ్ సి డి పి ఓ శోభ మహిళా సాధికారిక సిబ్బంది, ఇన్చార్జి కోఆర్డినేటర్ శారద, స్పెషల్ ఫైనాన్స్ లిట్రసి సౌందర్య, అంగన్వాడీ టీచర్స్ ఇతర మహిళలు పురుషులు హాజరు కావడం జరిగింది.

# వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణా ముగింపు

**కామారెడ్డి, రూరల్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల సమగ్ర శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. మండల పరిధిలోని మొత్తం 14 గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు 120 మంది వార్డు సభ్యులు ఈ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామ స్థాయి పరిపాలనను బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థత పెంపు, ప్రభుత్వ పథకాల అమలు విధానం, గ్రామాభివృద్ధి నిధుల సక్రమ వినియోగం, పారదర్శకత, ప్రజలతో సమన్వయం వంటి కీలక అంశాలపై ఈ శిక్షణలో విశదీకరణ ఇచ్చారు. గ్రామ పంచాయతీ చట్టాలు, వార్డు సభ్యుల అధికారాలు--బాధ్యతలు, సమావేశాల నిర్వహణ విధానం, తీర్మానాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై ట్రైనింగ్ సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఎంపీడీవో ఎఫ్‌సీ బారాని, ఎంపీఓ త్రివేద్ ట్రైనింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరై మార్గనిర్దేశం చేశారు. క్యాసం పల్లి గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధి పథకాలు ప్రజలకు చేరాలంటే వార్డు సభ్యులు చురుకుగా పనిచేయాలి. గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత" అని సూచించారు.

ఎంపీడీవో ఎఫ్‌సీ బారాని మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులు సక్రమంగా వినియోగించి పారదర్శక పరిపాలన అందించాలని కోరారు. ఎంపీఓ త్రివేద్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సమన్వయం పెంచుకొని ప్రతి పథకం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన 120 మంది వార్డు సభ్యులకు అధికారులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ, శిక్షణ ద్వారా తమకు వచ్చిన అవగాహనను గ్రామాభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు.

కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, శిక్షణా సిబ్బంది పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. క్యాసం పల్లి రైతు వేదికలో ఐదు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం గ్రామ పంచాయతీల పనితీరును మరింత మెరుగుపరచడంలో దోహదపడనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## రేషన్ దుకాణంపై ఆకస్మిక తనిఖీ



**పిట్లం, ఫిబ్రవరి 20: (ప్రజాజ్యోతి)**

పిట్లం మండల కేంద్రంలోని అల్లాపూర్ గ్రామంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) దుకాణాన్ని శుక్రవారం గ్రామ సర్పంచ్ విజయ్ పోచయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శుశల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో ఉన్న బియ్యం నిల్వలు, సరుకుల నాణ్యత, లబ్ధిదారులకు సరుకుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు.

లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్ణయించిన పరిమాణంలో, నాణ్యమైన సరుకులు అందించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని సర్పంచ్ విజయ్ పోచయ్య సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి సరుకులు పంపిణీ చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ఈ తనిఖీలో ఉప సర్పంచ్ కోలన్ నాగేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, జీపీఓ బాలయ్య, గ్రామస్థులు మల్లేశం, జక్కాపురం అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలో గల దుర్గమ్మ అమ్మవారి ఆలయం 9వ వార్షికోత్సవం ను ఆలయ ధర్మకర్త గడ్డం ప్రభు నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామాన్ని,గ్రామ ప్రజలందరినీ చల్లగా కాపాడాలని కోరుతూ అమ్మవారి పేరున ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త గడ్డం నారాయణ తెలిపారు.ఈ ఉత్సవాలలో భాగంగ గడ్డం నారాయణ-శాంతాబాయి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,హోమం నిర్వహించారు.అనంతరం బోనాలను గ్రామం నుండి ఊరేగింపుగా దుర్గామాత ఆలయం వరకు డప్పు చప్పుళ్ళ,వాయిద్యాల మధ్య అమ్మవారికి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభుగౌడ్,గ్రామస్థులు పాల్గొన్నారు.



# గచ్చిబౌలిలో కామారెడ్డి విజయాలతో సెమీఫైనల్‌లోకి బాలికల జట్టు

**కామారెడ్డి, రూరల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర క్రీడా చరిత్రలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2025 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో కామారెడ్డి జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరుస్తూ సెమీఫైనల్‌కు ఘనంగా ప్రవేశించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో కామారెడ్డి జట్టు ఆత్మవిశ్వాసంతో, క్రమశిక్షణతో ఆడుతూ ప్రత్యర్థి జట్లను మట్టికరిపిస్తోంది.

యాదగిరి భువనగిరిపై 4-0 ఘన విజయం

టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో యాదగిరి భువనగిరి జిల్లా జట్టుపై కామారెడ్డి బాలికలు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. దూకుడైన దాడులతో, సమన్వయంతో 4-0 తేడాతో విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో గర్గుల్ గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు వీణ మూడు గోల్స్ సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆమె వేగం, బంతిపై నియంత్రణ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

వనపర్తిపై ఫుల్ టైం లో 1- 1 టై బ్రేక్ లో 2- 1తో సెమీఫైనల్ బెర్త్

రెండవ మ్యాచ్‌లో వనపర్తి జిల్లా జట్టుతో తలపడిన గెలవడం జరిగింది కామారెడ్డి బాలికలు మరింత పట్టుదలతో ఆడారు. సమన్వయంతో కూడిన ఆటతీరు, కట్టుదిట్టమైన రక్షణతో 2-0 తేడాతో గెలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించారు. ఈ మ్యాచ్‌లో కూడా వీణ మరో గోల్ చేసి జట్టు విజయానికి తోడ్పడింది. మొత్తం రెండు మ్యాచ్‌ల్లో నాలుగు గోల్స్ సాధించి ఆమె టోర్నమెంట్‌లో స్టార్ ప్లేయర్‌గా నిలిచింది.

రేపు నిజాంబాద్‌తో సెమీఫైనల్

రేపు జరగనున్న సెమీఫైనల్ పోరులో కామారెడ్డి జిల్లా నిజాంబాద్ జిల్లాతో తలపడనుంది. ఈ మ్యాచ్ కూడా గచ్చిబౌలి స్టేడియంలోనే జరగనుంది.



సెమీఫైనల్‌లోనూ జట్టు అదే ఉత్సాహంతో ఆడి ఫైనల్‌కు చేరాలని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు.జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు నీలం లింగం, ట్రెజరర్ నోముల మధుసూదన్ రెడ్డి, కోచ్ ఆంజనేయులు మాట్లాడుతూ, "మన క్రీడాకారిణులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. సెమీఫైనల్‌లోనూ అదే ధైర్యం, క్రమశిక్షణతో ఆడి జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలిపారు.

బాలుర జట్టు విజయం

ఇదే టోర్నమెంట్‌లో బాలుర జట్టు కూడా వరంగల్ జిల్లాపై 1-0 తేడాతో గెలిచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టింది. బాలుర జట్టు విజయం పట్ల క్రీడా వర్గాలు అభినందనలు తెలియజేశాయి.రాష్ట్రస్థాయి వేదికపై కామారెడ్డి జిల్లా హాకీ జట్లు చూపిస్తున్న ప్రతిభ పట్ల జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సెమీఫైనల్‌లో విజయం సాధించి ఫైనల్‌లో అడుగుపెట్టాలని క్రీడాభిమానులు బాయ్స్ టీం కోచ్ గా ఆంజనేయులు టీం మేనేజర్ గా విజయ్ గర్ల్స్ కోచ్ గా నవిత వ్యవహరిస్తున్నారు ఆకాంక్షిస్తున్నారు.

# అమ్మో ఎంఎస్ఎన్ ఆ...

-- వాయు, జల కాలుష్యాలతో మండలం అతలాకుతలం

-- రాత్రి కాగానే భరించలేని దుర్వాసన తో జనం అవస్థలు

-- నా తండ్రి మరణాన్ని పట్టించుకోని యాజమాన్యం

-- కుటుంబంతో సహా పరిశ్రమ ముందు టెంట్ వేసుకొని కూర్చుంటా

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 20 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**



భిక్కనూరు శివారులలో గల ఎంఎస్ఎన్ ఫార్మా పరిశ్రమపై గత రెండు నెలలుగా కంచర్ల గ్రామానికి చెందిన గొల్ల మహేందర్ యాదవ్ చేస్తున్న ఒంటరి పోరాటాన్ని, అటు జేఏసీ, ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం కానీ,మండల ప్రజలు సైతం పట్టించుకోకపోగా, హేళన చేసి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. నా తండ్రి మరణించి నెల రోజులు గడుస్తున్నప్పటికీ పరిశ్రమ యాజమాన్యం స్పందించలేదు. ఇప్పటివరకు పరిశ్రమ నుండి వెలువడుతున్న విషపు వాయువుల దుర్వాసన రాత్రి సమయంలో విడుదల కావడం చేత, అన్ని గ్రామాల ప్రజలు చలికాలం కాబట్టి ఇళ్లలో నిద్రపోతున్నారు. రానున్నది వేసవికాలం కావడంతో ఆరుబయట పడుకున్న ప్రతి ఒక్కరికి విషపు గాలుల ప్రభావం తెలుస్తుందని, అప్పుడు నేను చేసిన పోరాటం,నాకోసం కాదు మండల ప్రజల కోసం అన్నది గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేశాడు. పరిశ్రమపై నేను చేస్తున్న పోరుకు యాజమాన్యం దిగి రాకపోతే పరిశ్రమ ముందు టెంట్ వేసుకొని కుటుంబంతో సహా కూర్చుంటానని హెచ్చరించాడు.

# గ్రామ సభ నిర్వహణ

-- ఫార్మా కంపెనీల పై చర్చ కార్యక్రమం

-- పరిశ్రమలకు వ్యతిరేకంగా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో ఏముంది?

-- ఎం ఎస్ ఎన్, ఫ్యూజన్ పరిశ్రమల పట్ల ఎందుకింత మక్కువ?

-- సమావేశానికి తహసిల్దార్ గై హాజరు




**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 20 బిక్కనూరు (ప్రజా జ్యోతి)**

బిక్కనూరు పట్టణంలో శుక్రవారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో బల్యాల రేఖ సుదర్శన్ ల అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎం ఎస్ ఎన్, ఫ్యూజన్ ఫార్మా పరిశ్రమలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ కు సమర్పించిన వినతి పత్రంలో ఏముందో




తెలియజేయాలని గ్రామ సభలో బత్తుల బిక్షపతి,ప్రజలు డిమాండ్ చేశారు. ఈ విషయమై బిక్షపతి గంగల రవీందర్ మాట్లాడుతూ... ఎం ఎస్ ఎన్,ఫ్యూజన్ పరిశ్రమల తీర్మాన పత్రాలను ఒక్కసారి ప్రజలందరి ముందు పెట్టాలని డిమాండ్ చేస్తూ, ఎంఎస్ఎన్ పరిశ్రమ 10 ఎకరాల అసైన్మెంట్ భూమిని సైతం కబ్జా చేసిందని వీరు ఆరోపించారు. ఈ విషయమై జిపిఓ కాశి రామ్ బదులిస్తూ... ఈ విషయమై ఇప్పుడేమీ మాట్లాడలేమని రాతపూర్వకంగా ఫిర్యాదు పత్రం రాసి ఇస్తే దానిపై పూర్తి విచారణ చేపడతామని తెలిపారు. సర్పంచ్ బాల్యాల రేఖ,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డు మెంబర్లు మాట్లాడుతూ మండల ప్రజల ఆశీర్వదించబడి పదవులు పొందిన "మేము, మీకు మాత్రమే జవాబు దారులం పరిశ్రమల యాజమాన్యాలకు కాదు" అని స్పష్టం చేశారు. మండల ప్రజల ప్రయోజనాలకు భంగం కలగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నిర్జీవ స్థితిలో జన్మించిన శిశువుకు 108 సిబ్బంది ప్రాణాధారం

**గాంధారి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లాలో నిర్జీవ స్థితిలో జన్మించిన ఓ ఆడ శిశువుకు 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి మార్గమధ్యంలోనే అత్యవసర చికిత్స అందించి ప్రాణాలను కాపాడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది.గాంధారి మండలం గొల్లాడి తండాకు చెందిన కేతావత్ సప్నకు కామారెడ్డి సర్వజన ఆసుపత్రిలో ఆడ శిశువు జన్మించింది. అయితే పుట్టిన వెంటనే శిశువు నిర్జీవ స్థితిలో ఉండటంతో వైద్యులు ఆందోళనకు గురయ్యారు. చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ పృధ్వీరాజ్ అత్యవసర చికిత్స అందించినప్పటికీ శ్వాస సమస్యలు అధికంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే స్పందించి శిశువుకు ఆక్సిజన్ అందిస్తూ తరలింపు ప్రారంభించారు. మార్గమధ్యంలో శిశువుకు ఫీట్స్ రావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కృష్ణస్వామి అప్రమత్తంగా వ్యవహరించి శిశువు నోటిలోని నురగను సక్షన్ చేసి, అంబుబ్యాగ్ ద్వారా కృత్రిమ శ్వాస అందించారు. సకాలంలో అందించిన అత్యవసర చికిత్సతో శిశువు పరిస్థితి క్రమంగా మెరుగుపడింది.నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకునే సమయానికి శిశువు నాడి, శ్వాసలు సాధారణ స్థితికి చేరుకున్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో చేర్పించి చికిత్స కొనసాగిస్తున్నారు.శిశువు తండ్రి కేతావత్ గణేష్ 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ, వారి వేగవంతమైన స్పందనతోనే తమ బిడ్డ ప్రాణాలతో బయటపడిందని భావోద్వేగంతో పేర్కొన్నారు. 108 సిబ్బందికి స్థానికులు అభినందనలు తెలిపారు.



# పోడు భూమి సాగుదారులకు రుణాలు ఇవ్వాలి

**గాంధారి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)**

గిరిజన పోడు భూమి సాగుదారులకు తక్షణమే బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని (సిపిఎం) ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ డిమాండ్ చేశారు.గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన గిరిజన రైతులతో కలిసి (ఎస్‌బీఐ) శాఖ మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన రైతులు ప్రైవేట్ అప్పులు తీసుకుని అధిక వడ్డీల భారంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పంట సాగుకు అవసరమైన నిధులు అందక ఇబ్బందులు పడుతున్న గిరిజన రైతులకు ఎస్‌బీఐ ద్వారా తక్షణ రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం, బ్యాంకులు ఆదివాసీ రైతుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.దీనిపై స్పందించిన ఎస్‌బీఐ మేనేజర్ ఏప్రిల్ నెలలో రుణాల మంజూరు విషయమై సహకరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు భీమా నాయక్, రంజాన్ నాయక్, గణేష్ నాయక్, కిషన్ నాయక్ పాల్గొన్నారు.



# చలో శిశు మందిర్‌కు పిలుపునిచ్చిన బిజెపి, కాంగ్రెస్



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 20**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కాలేజీ భూముల విషయంపై గత నాలుగు రోజులను రోజుల నుండి బిజెపి మరియు కాంగ్రెస్ నాయకుల మధ్య మీడియా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఒక్క అవినీతి చేశారంటే మీరు అవినీతి చేశారని మీడియా ముందుకు వచ్చారు. ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ కళాశాల భూములపై చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే రమణారెడ్డి తెలిపారు. శిశున్ మందిర్ పాఠశాలకు ఉదయం 10 గంటలకు చర్చకు రావాలని పిలుపునిచ్చారు. రచ్చ జరగకుండా పై చర్చ జరుగుతుందా జరుగుతుందో చూడాలి. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమి పై చర్చ చేయడానికి వస్తున్నామని తెలిపారు. ఎన్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షుడు ఐరన్ సందీప్ విద్యార్థి సంఘాల నాయకులకు ఆహ్వానం పంపారు. కళాశాల భూముల పరిరక్షణ కమిటీకి సంబంధించిన నాయకులు వచ్చి చర్చలో పాల్గొని కళాశాల భూమిని పరిరక్షించాలని కోరారు. దీనికి పోలీసుల నుండి పర్మిషన్ వస్తుందా? అనేది చూడాల్సి ఉంది. కామారెడ్డి లో రాజకీయం కాంగ్రెస్ వర్సెస్ బిజెపిల మారిపోయింది, మరి కాలేజీ భూముల విషయంపై బిఆర్ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉంది? అవినీతిపై చర్చకు ఆస్కారం ఉందా, లేదా పోలీసుల ముందస్తు అరెస్టు చేస్తారా అనేది వేచి చూడాలి.



# బుస్సాపూర్ పాఠశాలకు మైక్ సెట్ వితరణ

**మెండోరా:ఫిబ్రవరి /20 (ప్రజా జ్యోతి):**
మెండోరా మండలంలోని బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థిని శ్రీలత రూ.5 వేల విలువైన మైక్ సెట్‌ను విరాళంగా అందించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన చిన్న కార్యక్రమంలో సర్పంచ్ నూత్పల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయురాలు శమంతకు మైక్ సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. మైక్ సెట్ వల్ల పాఠశాలలో జరిగే సభలు, జాతీయ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు.
ప్రధానోపాధ్యాయురాలు శమంత దాత శ్రీలతకు కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల శ్రేయోభిలాషులు జైడి




సాయన్న, రాజేందర్, కృష్ణమూర్తి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ. రమేష్, ఉపాధ్యాయులు కవిత, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# మైలారం మీదుగా కుర్దుల్‌పేట్ బస్సు పునరుద్ధరణ

## వినతిపై స్పందించిన డిపో మేనేజర్


**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 20 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం మైలారం మీదుగా కుర్దుల్‌పేట్‌కు వెళ్లే నిజామాబాద్ బస్సు గత 15 రోజులుగా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మైలారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు కలిసి సంబంధిత డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.
వినతిపై స్పందించిన డిపో మేనేజర్ నేటి నుంచే మైలారం మీదుగా కుర్దుల్‌పేట్‌కు యథావిధిగా బస్సులు నడిపిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. బస్సు సర్వీస్ పునరుద్ధరణతో విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలకు ఊరట లభించనుందని పేర్కొన్నారు.
త్వరిత స్పందనతో సమస్యను పరిష్కరించిన డిపో మేనేజర్‌కు గ్రామ ప్రజల తరఫున సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# సిరికొండలో వివాహ వేడుకకు ఉర్దూ అకాడమీ చైర్మన్ హాజరు

## వధూవరులకు ఆశీస్సులు అందజేసిన తాహెర్ బిన్ అందాన్

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలంలోని కేజీ దాస్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన చాకలి అశోక్ కుమారుడి వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అందాన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందమయం, సౌఖ్యసంపదలతో నిండాలని ఆకాంక్షించారు. వివాహ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా, ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాన్సింగ్ నాయక్, మైలారం సుదర్శన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సాంప్రదాయాల పరిరక్షణ అవసరమని వారు పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన ఈ వివాహ వేడుక ఉత్సాహభరితంగా సాగి, సాంఘిక సౌహార్దానికి ప్రతీకగా నిలిచింది. ప్రముఖుల హాజరుతో కార్యక్రమానికి మరింత గౌరవం చేకూరింది. నూతన దంపతులు పెద్దల ఆశీస్సులతో సంతోషంగా కొత్త జీవితాన్ని ప్రారంభించారు.




# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం.



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన కుంచారం కుటుంభ సభ్యులు 1,18,000 రూపాయల విరాళాన్ని అందజేసినట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ మేరకు కుంచారం కుటుంభ సభ్యులైన రమేష్, శ్రీనివాస్,రఘులు అయ్యప్ప సేవాసమితి సభ్యులకు నగదును అందజేశారు. దింతో పదునెట్టాంబడి మెట్టును దక్కించుకున్నట్లు సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పెట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,అయ్యప్ప సేవా సమితి సభ్యులు గోపాల్ రెడ్డి,అవినాష్ ఉన్నారు.

# ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గంగమణి గంగారం కాంగ్రెస్ పార్టీలో చేరిక





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 20**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గంగమణి గంగారం ఈ రోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడమైనది ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో : మండల పార్టీ అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్ ,మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి,మోతీలాల్,బలరాం నాయక్ తదితరులు ఉన్నారు

# బీఆర్ఎస్‌కు షాక్... కాంగ్రెస్‌లో చేరిన రవీందర్ రెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 20 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. డిచ్‌పల్లి మండలం కోరట్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ జోవూర్, నవీన్ రెడ్డి, మోహన్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే రవీందర్ రెడ్డి పార్టీలో చేరారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

